నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 21, మార్చి 2024 పేజీలు - 8

# ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో: దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిఆర్సీ, రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్ భద్రత, వాహనాల పార్కింగ్ సామర్థ్యం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. భీమనపల్లి పరిధిలోని అవుట్‌డోర్ స్టేడియాన్ని సైతం ఆమె పరిశీలించారు. డిండి రోడ్‌లో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ క్యాంపస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాక, మిగతా 2లో

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వారి పేర్లను చూసుకోవాలి

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన




నల్గొండ జిల్లా బ్యూరో: బుధవారం ఆమె నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హాలియాలో ఏర్పాటు చేయనున్న పార్లమెంట్ ఎన్నికల సామిగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. రిసెప్షన్ కేంద్రం మరియు పంపిణీ కేంద్రంలో సౌకర్యాలు, సిసి కెమెరాల పనితీరు, విద్యుత్ సౌకర్యం, స్ట్రాంగ్ రూంల భద్రత వంటి వాటిని పరిశీలించి అక్కడున్న అధికారులతో మౌలిక సదుపాలయాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటు హక్కు ఉన్న వారు ఓటరు జాబితాలో వారి పేర్లను పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలని అన్నారు. పులిమామిడి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. అనంతరం పెద్దవూర మండల టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్‌పోస్టును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాకుండా, రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

# యాదాద్రిలో వైభవంగా మహా పూర్ణాహుతి, చక్రతీర్థం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. పదవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా పూర్ణాహుతి, చక్ర తీర్థం నిర్వహించారు అర్చకులు. లక్ష్మీ సమేత నారసింహుడిని ఆలయ నుండి కొండపైన విష్ణు పుష్కరిణి వరకు సేవ పై తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు.పూజల అనంతరం విష్ణు పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టం అర్చకులు శాస్త్రోక్తముగా నిర్వహించారు.. కొండపై విష్ణు పుష్కరణి లో చక్రస్థాన ఘట్టంలో, భక్తులు చక్రతీర్థ స్థానాలుఆచరించారు.ఆవిధంగా చక్రతీర్థ స్థానం ముగిసింది. అలాగే ఈనెల 11వ తేదీన స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు గురువారం 21వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగియనున్నాయి. మహా పూర్ణాహుతి ప్రత్యేకత్త సమస్త లోకములు సుఖ శాంతి మయములు కావాలని లోకములో సువృష్టి కలిగి సస్యశ్యామలం కావాలని ఎంతో భక్తి భరితముగా ఈ వేడుక నిర్వహించెదరు. ఉత్సవములలో ప్రతినిత్యం నిర్వహింపబడిన హోవనములు, మూలమంత్ర, మూర్తి మంత్ర, జపములు ఓం పూర్ణమదః పూర్ణమిదం, పూర్ణాత్ పూర్ణ మూధచ్యత అని సంకల్పించి పూర్ణాహుతి ఫలమును భగవధర్పణము గావించుచు ఈ పూర్ణాహుతి వేడుక నిర్వహించెదరు. చక్రతీర్థము ప్రత్యేకత్త దీక్షాన్‌తో 2వ బృదో యజ్ఞే అని శాస్త్రము ఉత్సవాంత మందు న్యూన, అతిరిక్త దోష పరిహారం కోసం చేసే విశిష్ట ప్రక్రియే ఈ చక్ర తీర్థము. శ్రీ సుదర్శన చక్ర తాళ్వారును వేంచేపు చేసి పంచామృత స్నపన తిరుమంజన ఉత్సవము నిర్వహించి. శ్రీ స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నానం నిర్వహించెదరు. చక్రతీర్థం కార్యక్రమములను ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకుల బృందం, వేద పండితులు పారాయణికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు, స్థానికులు, పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 22,98,275.

# యాదాద్రీశుని సేవలో గవర్నర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, అధికారులు స్వస్తిస్వాగతం పలికారు. దర్శనానంతరం గవర్నర్ మాట్లాడుతూ దేశంలో వివిధ భాషలు మాట్లాడే వారు ఉన్నప్పటికీ, వివిధ కులాల వారు ఉన్నప్పటికీ దేశ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం ఐక్యంతో ఉంటున్నామన్నారు. గవర్నరు బాధ్యతలు స్వీకరించిన తర్వాత మిగతా 2లో

# అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వాహన తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి





నల్గొండ జిల్లా బ్యూరో: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సీఐ నాగార్జునసాగర్ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, హెచ్‌జి దౌల, వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ రోజు తెల్లవారుజామున 4.30 గంటలకు ఒంగోలు మర్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్లే ఎపి 02 ఎక్స్ 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఎటువంటి ఆధారాలులేని 1450 కిలలో జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్, వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకొని విజయపురి తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తో పాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాలచట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని తెలిపారు.

# మీడియా సర్టిఫికేట్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

### జిల్లా రెవిన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి



నల్గొండ జిల్లా బ్యూరో: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫేషన్, మానిటరింగ్ కమిటీ మరియు మీడియా సెంటర్‌ను బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మీడియా ఛానళ్లలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రింట్ మీడియాలో ప్రచురితమైన ప్రకటనలను అలాగే పెయిడ్ న్యూస్ పరిశీలించేందుకు ఎంసిఎంసి పనిచేస్తుందని దీంతో పాటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మిడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ, డిపీఆర్ఓయు వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు. సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంసీఎంసీ సిబ్బంది, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కిడ్నాప్ కలకలం

## కిడ్నాపర్ కాదని తేల్చిన పోలీసులు



మోత్కూర్ మేజర్ న్యూస్ః మండలంలోని అనాజిపురం గ్రామంలో కిడ్నాప్ కలకలం వ్యాపించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి నిర్మాణంలో పనిచేసే ఒక కార్మికుడు జంగాల కాలనీ వద్ద అనుమానస్పదంగా తిరుగుతూ ఉండడంతో కుక్కలు వెంబడించగా భయంతో పరుగులు తీశాడు. దీంతో కాలనీవాసులు పిల్లలను కిడ్నాప్ చేయడానికి వచ్చాడని అరుపులు చేయడంతో గ్రామస్తులు అతని వెంబడించగా గేటు వేసి ఉంచిన జెడ్పిటిసి శారద సంతోష్ రెడ్డి గెస్ట్ హౌస్‌లో దూరాడు. ఇతను ఇనుప వస్తువులు చేతిలో పట్టుకోని కాలనీవాసులను బెదిరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ విషయగం గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి కిడ్నాపర్ కాదని నిర్ధారించారు. అతని వాలకం, ప్రతిఘటించడం చేసి కాలనీవాసులు అతను కిడ్నాపరేనని అనుమానం వ్యక్తం చేశారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి కిడ్నాపర్ కాదని తేల్చి చెప్పారు.

**పుకార్లు నమ్మవద్దు.....**

కిడ్నాపర్ అంటూ ఎవరైనా పుకార్లు సృష్టిస్తే నమ్మవద్దని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తెలుగు భాష రాని వ్యక్తి కాలనీలో సంచరిస్తే వారిని దొంగగాను, కిడ్నాపర్‌గానో చూడవద్దని వారి యొక్క పూర్వపరాలు విచారించిన తర్వాతనే ఒక నిర్ధారణ రావాలని, తొంద రపడి అసత్య వార్తలు నమ్మవద్దన్నారు.

# పీడిఎస్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః పీడిఎస్ బియ్యం తరలించిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం తెల్లవారు జామున మండలంలోని చౌల్లగూడెం స్టేజి వద్ద అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలి స్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని టిఎస్ 08 యుబి 5124 వాహనంలోని 102 క్వింటాళ్ల బియ్యంను పట్టుకొని డిసిఎం సీజ్ చేశారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

హాస్టల్‌లో సౌకర్యాలు, లైబ్రరీ, వంటశాల, తదితర వాటిని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# యాదాద్రీశుని సేవలో గవర్నర్

(మొదటిపేజీ తరువాయి)

ఎంతో చారిత్రాత్మక పురాతన ఆలయం అయిన 1000 ఏండ్లు అయిన చెక్కు చెదర కుంటా ఆలయం నిర్మించారని కొనియాడారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆలయం ముఖమండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి సిఎస్ శాంతి కుమారి లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ సందర్శన బుక్కులో సంతకం చేశారు. గవర్నర్ వెంట శాంతి కుమారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే, డిసిపి రాజేష్ చంద్ర, యాదాద్రి ఆలయ ఈవో భాస్కర్ రావు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిఇఓ, ఏఈఓ, అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.

# పోయిన సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి అప్పగింత

## అడివిదేవులపల్లి ఎస్సై హరిబాబు



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మహా శివరాత్రి పర్వదినాన అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల భాస్కర్ సత్రశాల వద్ద తన యొక్క రెడ్‌మీ ఫోన్ పోగొట్టుకుని అడవిదేవులపల్లి పోలీస్ వారిని సంప్రదించగా, యస్ఐ హరి బాబు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 12000 రూపాయల విలువగల ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా పెరుమాళ్ల భాస్కర్ పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# తేనెటీగల పెంపకం సేంద్రియ వ్యవసాయం పై రైతులకు, యువతకు శిక్షణ ప్రారంభం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ సమితి, వ్యవసాయ శాఖ వారి ఆర్థిక సాయంతో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి నందు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం మరియు సేంద్రియ వ్యవసాయంపై 7 రోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంకె సుకుమార్, మేనేజర్ స్టేట్ బ్యాంక్ గడ్డిపల్లి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం అనేది ఈ యువతకు, రైతులకు, స్వయం ఉపాధితో పాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని ఎస్బిఐ బ్యాంక్ శాఖ పరంగా ఇతర సబ్సిడీలు, లోన్స్, రైతులు, యువతకు ఉపయోగించుకోవాలని వారికి ఎంతో సాయంగా ఉంటామని తెలిపారు. ఉద్యానశాస్తవేత్త సిహెచ్ నరేష్ , మృత్తిక శాస్త్రవేత్త ఎ కిరణ్ మాట్లాడుతూ 7 రోజుల శిక్షణ కార్యక్రమ ఉద్దేశం తేనెటీల పెంపకం మరియు సేంద్రియ వ్యవసాయంలో లాభాలు , కెవికె నందు జరిగే వివిధ శిక్షణా కార్యక్రమాల, ఉత్పత్తుల గురించి వివరించడం జరిగింది. అనంతరం కృషి విజా న కేంద్రంలోని వివిధ ప్రదర్శన క్షేత్రాలైన తేనెటీగల పెంపకం, వర్మి కంపోస్ట్, కోడి పిల్లల పెంపకం, ఫిష్ కల్చర్, మొదలైనవి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కే శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, డా॥ మాధురీ, కె.వి.కే సిబ్బంది, 30 మంది శిక్షణార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి



నడిగూడేం,మేజర్‌న్యూస్: రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం నడిగూడేం మండల కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల

మేరకు పార్లమెంటు ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ఏకైకా లక్ష్యాంగా పని చేయాలన్నారు.కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశం లో జడ్పీటీసీ కవిత నాగరాజు, వైస్ ఎంపీ బడేటి వెంకటే శ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు పద్మాశ్రీని వాస్,ఎంపీటీసీ గుండు శ్రీను శెట్టి జ్యోతి సతీష్ ,మండల ప్రధాన కార్యద ర్శి వేపూరి సుధీర్, ఉపాద్యక్షులు దున్న శ్రీను,నాయకులు మొక్కా బిక్ష పతి విజయ్ వర్దన్ రెడ్డి,మల్లేష్ కాసాని వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యయసాయ మార్కెట్ అటెండర్ హఠాన్మరణం



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ అటెండర్ పేరుమాండ్ల అనంతరావు అలియాస్ చిన్ని నిన్న గుండెపోటుతో అకాల మరణం చెందారు. నిన్న సాయంత్రం అందరిని పలకరించి ఇంటికి వెళ్లిన ఆయనకు రాత్రి సమయంలో గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కు తరలిస్తున్న మార్గమధ్యంలో మరణించాడు. ఆయన స్వతాహాగా వివాదరహితుడు కావడంతో పట్టణం మొత్తం తీవ్ర విషాదం అలుముకున్నది. అన్ని పార్టీల ప్రముఖులు ప్రజా సంఘాలు, హమాలీ యూనియన్ దాడువయి యూనియన్ ఒక్కొక్కరుగా వచ్చి నివాళులు అర్పించారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలి

## గంటెపాక శివకుమార్

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రజానాట్యమండలి కళాకారులు ఆటా-పాటలతో పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను చైతన్యం చేయాలని, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్ అన్నారు. బుధవారం సిపియం కార్యాలయంలో నిర్వహించిన ప్రజానాట్యమండలి మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఎన్నికలను డబ్బుమయంగా మార్చి రాజకీయాలను కలుషితం చేస్తున్న బూర్జువా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని, మతం పేరుతో మనుషులమధ్య వైషమ్యాలు సృష్టిస్తూ బిజెపి ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ విలువల్ని కాలరాస్తు ప్రభుత్వ రంగ సంస్థలను కొల్లగొడుతుందని పాలకుల వైఫల్యాలను ప్రజలకు ఆటా-పాట కళారూపాల్లో చైతన్యం చేయాలని కళాకారులు అధికసంఖ్యలో తరలిరావాలని, గంటెపాక శివ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎన్.యం మండల కార్యదర్శి గంటెపాక శ్రీకృష్ణ, నాయకులు పండుగ రాజమల్లు, పృద్వీ, తుర్కపల్లి నరేష్, మజ్జూరి సాయి, పుట్టల ఉదయ్, ప్రశాంత్, గణేష్, నర్సింహ్మా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులకై కడదాక పోరాడిన తిరందాసు గోపి

## కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల కోసం కడవరకూ పాటుపడిన నాయకుడు తిరందాసు గోపి అని, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సిఐటియు ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ జిల్లా కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతి సందర్భంగా పులమాల వేసి జోహార్లు అర్పించి ఆయన మాట్లాడారు. తిరందాసు గోపి చిన్నతనం నుండే విద్యార్థి ఉద్యమంలో భాగస్వామ్యమయి రామన్నపేట డివిజన్‌లో అనేక పోరాటాలకు సారద్యం వహించారన్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారని ఆయన అన్నారు. గ్రామసేవకులు, హమాలీ, భవన నిర్మాణం, అంగన్‌వాడీ వంటి రంగాల సమస్యలపై దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించారన్నారని ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని రైతు, కూలీల సమస్యలపై ప్రజలను కూడగట్టి పాలకులపై ప్రశ్నలవర్షం కురిపించాడన్నారని కార్మికులపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే గోపికి మనమిచ్చే ఘన నివాళి అని, కల్లూరి మల్లేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నాగటి ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, భూడిద భిక్షం, భీంపాక ప్రశాంత్,గట్టు నర్సింహ్మ,తుర్కపల్లి నరేష్, గంటెపాక శ్రీకృష్ణ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా ఎండి జహంగీర్




రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి సిపిఎం అభ్యర్థిగా, ఎండి జహంగీర్ ప్రకటించడం హర్షనియమని, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన బోవనగిరి జిల్లాలో ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే పేద అభ్యర్థి, ఎండి జహంగీర్ కు ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వారు అన్నారు. గత పది సంవత్సరముల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు మన ఎంపీ నియోజకవర్గానికి రాలేదని మాట్లాడే వాళ్లు లేక పోరాటం చేసే వాళ్ళు లేక మన నియోజకవర్గం చాలా వెనుకబడిందని, కమ్యూనిస్టుల వలన నాగార్జున సాగర్, రేపల్లె నడికుడి రైల్వే లైను మంజూరు జరిగినదని, పార్లమెంట్ లో కమ్యూనిస్టులు ఉంటే మన నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని, నియోజకవర్గ ప్రజలు ఆలోచించి భ్రమలకు లోను కాకుండా నిరంతరం కార్మికుల రైతుల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని, గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు అన్నారు.

# ఆసుపత్రి పారిశుద్య కార్మికుల వేతనాలు అందివ్వాలి

## కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లయిస్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో సూపరిండేంట్ డాక్టర్.వీరన్నకు వినతి పత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ, రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న



పారిశుద్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని జి.వో ప్రకారం 15600 రూ.అందివ్వాల్సి ఉండగా ఏజన్సీ నిర్వాహకులు కేవలం 1150రూ.మాత్రమే అందివ్వడం జరుగుతుందని, మిగతా వేతనం అందించడంలేదని, ఆయన అన్నారు. ఖిళీగా ఉన్న పారిశుద్య కార్మికులను భర్తిచేయాలని. యూనిఫాం,షూ అందివ్వాలని, పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని, కల్లూరి మల్లేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, పారిశుద్య కార్మికులు భింపాక నాగేశ్వర్, నారపాక రాజ్ కుమార్, గాదె యాదమ్మ, శేఖర్, యాదమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కోదండ రామాలయం పునఃప్రతిష్ట

## హాజరైన స్వామీజీలు, అధికారులు, నాయకులు

## అన్నదానానికి భారీ స్పందన

## పట్టణంలో జన జాతర







కోదాడ, మేజర్‌న్యూస్ : కోదండరామాలయ పునఃప్రతిష్టా మహోత్సవం విజయవంతమైంది. దేవతమూర్తులకు బొర్రా వాసుదేవాచార్యులు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో దేవానంద జీయర్ స్వామి చేతుల మీదుగా ఉదయం 10 గంటల 02 నిమిషాలకు ప్రాణప్రతిష్ట చేశారు. ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. నాగుబండి రామ్మూర్తి నగర్‌లో యాగశాల ఏర్పాటుచేసి గత కొన్ని రోజులుగా వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలు, పూజలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆలయంలోని దేవతామూర్తులను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, బీజేపీ నల్గొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డితో పాటు పలువురు నాయకులు, అధికారులు దర్శించుకున్నారు. భక్తులు నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు.

**ఎటుచూసినా ప్రజలే**

పట్టణంలో ప్రజలతో జాతర వాతావరణం నెలకొన్నది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో సందడిగా మారింది. ఆలయాన్ని దర్శించుకునేందుకు భారీ ఎత్తున పోటెత్తారు.

**ఏడు కేంద్రాల్లో మహా అన్నదానం**

పట్టణ ప్రజల సౌకర్యార్థం ఏడు కేంద్రాల్లో అన్నదానాలు నిర్వహించారు. నాగుబండి రామ్మూర్తి నగర్, కాశీనాథం ఫంక్షన్ హాల్, అప్పయ్య ఫంక్షన్ హాల్, పెరిక హాస్టల్, శ్రీమన్నారాయణ కాలనీ, టీటీడీ కళ్యాణ మండపం, బాయ్స్ హైస్కూల్ కేంద్రాల్లో భక్తుల కోసం అన్నదానం చేశారు.

**సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

ఆలయ పునఃనిర్మాణం, మహా అన్నదానానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, నాగుబండి రంగనాథ్‌లు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, పోలీసులు, నాయకులు, ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి....

# ఆర్థిక సాయం అందజేత



మోత్కూర్ మేజర్ న్యూస్ః మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగిన ముక్కెర్ల కృష్ణకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అందించిన పదివేల ఆర్థిక సహాయంను మాజీ ఎంపిటిసి ఎలుగు పార్వతమ్మ యాదయ్య బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు చింత చంద్రయ్య, సీనియర్ నాయకులు వల్లందాస్ వెంకన్న పాల్గొన్నారు.

# మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి మేజర్ న్యూస్ః మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన ధ్యానబోయిన వెంకటేష్ ముదిరాజ్‌ను నాయకులు గ్రామస్తులతో కలిసి శాలువాతో సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యుడు గిద్దె కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవురుప్పుల మల్లేశం, పాల సంఘం చైర్మన్ కిషన్ యాదవ్ నాయకులు, గ్రామస్థులు, గొప్ప సిద్దా రెడ్డి, బాలయ్య, మల్లేశం, స్వామి గౌడ్, కృష్ణ ప్రభాకర్ రెడ్డి, వీరా స్వామి, వెంకటయ్య, మాతయ్య, బాల్‌శెట్టి, ఆంజనేయులు, నర్సింలు, రమేష్, బాలమల్లు, హరీష్, సత్తయ్య, ఎమిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాండ్రీ ట్రాక్టర్ నడుపుతున్న మైనర్ బాలుడు

తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి క్రాస్ రోడ్ నుండి రద్దీ సమయంలో జాండ్రీ ట్రాక్టర్‌ను మైనర్ బాలుడు నడుపుకుంటూ యదేచ్ఛగా వెళ్తున్నాడు. ఈ వాహనం తిరుమలిగిరి షోరూం బండిది. నిత్యం అనుమతి ఉన్నా లేకున్నా ఇసుక నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు అందరూ దాదాపు మైనర్‌లు కావడం విశేషం. కొంతమంది ప్రముఖులు అయితే వారి వాహనాలకు నంబర్ లేకుండానే నడుపుతున్నారు. మరికొందరు నిబంధనలకు విరుద్దంగా నంబర్ల ప్లేట్ కలిగి ఉన్నారు. వీరిని మందలించే అధికార యంత్రాంగం కరువు.



# భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థిగా ఎండి జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ః భువనగిరి పార్ల మెంట్ సిపిఎం అభ్యర్థిగా యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌ను రాష్ట్ర కమీటి ప్రకటించినది.వీరి స్వగ్రామము రామన్నపేట మండల పరిదిలోని మునిపంపుల గ్రామము.వీరి జీవనం వ్యవసాయం.వంహబూబ్ అలీ,బీజన్ బీలకు 1970వ సంవత్సరంలో జన్మించారు.వీరు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినారు.విద్యార్ది దశ నుండే ఎస్ఎఫ్ఐలో చేరి వివిధ సంఘాలలో పని చేసారు.వామపక్ష భావజాలంతో అనేక ఉద్యమాలలో పాల్గోన్నారు.తన స్వంతగ్రామము అయిన మునిపంపుల గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసారు. ఉద్యమాలే ఊపిరిగా ,ప్రజల సమస్యలను పరిష్కరించినారు. అవసరమైతే ఉద్యమాల ద్వార ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉన్నారు.పాదయాత్రలను నిర్వహించారు.గంధమల్ల రిజర్వాయర్‌ను నిర్మించాలని ఉద్యమాలను చేసారు.ఈ ప్రాంత ప్రజలకు తాగు నీరు, సాగు నీరు అందించాలని,మూసి కాలువ ప్రక్షాళన,బునాది కాలువ, పిలాయిపల్లి కాలువ,ధర్మారెడ్డి కాలువ,బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని,బస్వాపురం ప్రాజెక్ట్‌లో నష్టపోయిన రైతులకు,ప్రజలకు నష్ట పరిహారం అందించాలని,స్దానిక పరిశ్రమములలో స్దానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని,భువనగిరి కోట అబివృద్ది పరచాలని,సంఘటిత,అసంఘటిత కార్మికుల హక్కుల కోసం పోరాటాలను నిర్వహించిన ఘనత అయన సొంతం అని.నిత్యం పేదల సమస్యలను పరిష్కరించడంలో సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలుపుతు ,రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో తన గెలుపు కోసం ,పార్లమెంట్ ప్రజలకు తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## బిసి సంక్షేమ హాస్టల్ వర్కర్ల నియామకంలో జరిగిన

# అవినీతి అక్రమాలపై విచారణ చేయాలి

## దేవరకొండ డిఓ కార్యలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి

## నల్గొండ ఎబిసిడబ్ల్యూఓ కృష్ణవేణిని సస్పెండ్ చేయాలి



దేవరకొండ మేజర్ న్యూస్ః భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్లు విషయంలో జరిగిని అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టల్లో వర్కర్ల సమస్య విపరీతంగా ఉందని హాస్టల్‌లో విద్యార్దుళ సంఖ్య ఉన్న దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకె ళ్లడం జరిగింది. నిరుపేద విద్యార్థుల చదువులు ముందకు పోవాలని హాస్టల్‌లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా నల్గొండ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఎబిసిడబ్ల్యూఓ కృష్ణవేణిని తక్షణమే సస్పెండ్ చేసి జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చేతులు మారిన లక్షల రూపాయలు ప్రభుత్వానికి రికవరీ చేసే విధంగా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే 62 మంది నూతన వర్కర్లను నియమించాలన్నారు. ఒక్కొక్క నిరుపేద కుటుంబాల వద్ద కృష్ణవేణి 50000 లు తీసుకున్నారని, ఎజెన్సీ గోపాల్ రెడ్డి 5000 తీసుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ అక్మాల్ పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై నెగ్గిన అవిశ్వాసం

## తిరుమలగిరి మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం.. ఎమ్మెల్యే మందుల సామేల్





తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పుర పాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఆర్డీవో వేణు మాధవరావు అధ్యక్షతన జరిగిన చైర్‌పర్సన్ పోతరాజు రజినీ, వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డిలపై అవిశ్వాసానికి అనుకూలంగా 15 మంది సభ్యులు ఉండగా 12 మంది సభ్యులు చేతులు లేపడంతో అవిశ్వాసం నెగ్గినట్లు వారు తెలిపారు. మొదటగా కౌన్సిలర్లు అందరూ ఎమ్మెల్యే మందుల సామేలుతో ఒక మినీ వ్యాన్‌లో చేరుకున్నారు. కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధంచడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15 మంది కౌన్సిలర్లుకు గాను 12 మంది చేతులు లేపి అవిశ్వాసంలో మద్దతు తెలిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే అభివృద్ధి అని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వారు మద్దతు తెలిపారని అందుకనే చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంటే బాగుంటుందని ఈ అవిశ్వాసం పెట్లాని ఆయన అన్నారు. గత నెలలో అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్ పిటీషన్ ఇవ్వడంతో బుధవారం నాటికి అవిశ్వాసం జరపాలని ఆయన చెప్పారు. ఈ విజయం తిరుమలగిరి ప్రజల విజయమని, మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్, సుంకరి జనార్ధన్ టౌన్ ప్రెసిడెంట్ పేరాల వీరుష్, జమిలాల్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, హనుమంతు, జితేందర్, అనసూయ, ప్రియలత, సరిత, సరళ, రాజ్యలక్ష్మి, రేణుకచ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలి

తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని వివిధ కుల సంఘాలతో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జీ కడియం రామచంద్రయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దీన్ దయాల్ యాదగిరి, కురాకుల వెంకన్న, మూల వెంకట్ రెడ్డి, బంగారు స్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీషీటర్లకు డీఎస్పీ కౌన్సిలింగ్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా సర్కిల్ రౌడీషీటర్లకు డివిస్పి రాజశేఖర్ రాజు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. మిర్యాలగూడ డివిస్పీ రాజశేఖర్ రాజు, హాలీయ సిఐ జనార్ధన్ గౌడ్‌లు హాలీయ, నిడమానూరు, త్రిపురారం మండలాలకు చెందిన రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ చేయటం జరిగింది. డీఎస్పీ. సీఐ. మాట్లాడుతూ రౌడీ షీటర్లు కేసులు ఉంటే మీ పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగాలు రావడం చాలా కష్టం అవుతుంది. మీ ప్రవర్తన మార్చుకుంటే మీ పిల్లల భవిష్యత్తు మీ భవిష్యత్తు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయి అని అన్నారు. ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఏ గొడవలు వచ్చినా ముందుగా మిమ్ములను తీసుకురావడం జరుగుతుంది. అందుకే మీరు ఎలాంటి గొడవలలో పోకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని కోరుతున్నను. మీరు వినకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం, నిడమనూరు, హాలియా ఎస్ఐలు పాల్గొనడం జరిగింది.

# జేపీ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ మాల్ వెంకటేశ్వర్‌నగర్ గ్రామంలో జేపీ రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఉదయము వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లోజు జగన్ చారి, మల్లోజు ప్రశాంత్, గ్యార పోచయ్య, ఈదయ్యా (దేవుడు), ఎం.జేగన్, ఈదయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మల్లోజు జగన్ మాట్లాడుతూ మా ఆఫీస్‌లో భూముల క్రయవిక్రయాలు, ప్లాట్స్, బోర్ వెల్స్ సంబంధించిన సమాచారం ఉంటుందని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శివర్ల రమేష్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పోలగోని బాలరాజ్ సోదరుడు గణేష్ ముదిరాజ్ గీత పెళ్లి రోజుల వేడుకల్లో చింతపల్లి మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పోలేపల్లి రాంనగర్ చెందిన మాజీ సర్పంచ్ బ్రహ్మచారి, బిజెపి నాయకులు గోవింద్ రాజు, డాక్టర్. చారి ,నవీన్ , లక్ష్మణ్ సాగర్ తదితరులు ఉన్నారు.



# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

## ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలి

## ఎన్నికల సమాచారం మీడియా సెంటర్ ద్వారా తెలుసుకోవాలి



చివ్వెంల మేజర్ న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్‌లోని రూమ్ నెం. జి.4లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, యస్.పి. రాహుల్ హెగ్డే కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్ వెంకట్రాశ్, ఎస్పీతో కలిసి పరిశాలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం. ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవరర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డిపిఆర్ఓ రమేష్ కుమార్, డి.ఐ. ఈ. మల్లేశం, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, మీడియా మిత్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి ఎంపి టికెట్ జిట్టాకు ఇవ్వాలి

## – సేవర్తి మధు



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఉద్యమ నాయకులు,యువతకు ఆదర్శంగా యువజన సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు భువనగిరి పార్లమెంట్ నుండి జిట్టా బాలకృష్ణరెడ్డి కి టికెట్ ఇవ్వాలని బీఆర్ అధినాయకత్వంనకు జిట్టా యువ సేవ నాయకులు సేవర్తి మధు కోరారు.ఈ సందర్భంగా మధు మాటలాడుతు మలిదశ తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన యావదాస్దిని అమ్ముకుని తెలంగాణ నినాదంతో యావత్ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమమును ఉదృతం చేసిన వ్యక్తి జిట్టా బాలకృష్ణ అని తెల్పారు.ఆనాడు మరియు నేడు అయన చేసిన సేవలను గుర్తించి బీఆర్ఎస్ అధిష్టానం భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇస్తే తప్పకుండ విజయం సాధిస్తారని అన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిదిలోని ప్రజలతో అయనకు ఉన్న సంబందాలు మరేవరికి లేవని,పార్టీలకు అతీతంగా ప్రజలు గెలిపించుకుంటారని తెల్పారు.

# తిరందాసు గోపి ఆశయ సాధనకై పునరంకితమౌదాం

## – గద్దె నర్సింహ్మ




భువనగిరి మేజర్‌న్యూస్ఃతిరందాసు గోపి 7వ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని తిరందాసు గ్రంథాలయంలోని అయన చిత్ర పటానికి తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ్మ మరియు కార్యదర్శులు కొండ మడుగు నర్సింహ్మ పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాటలాడుతు గోపి ఆశయ సాధనను ముందుకు తీసుకుపోవాలని కోరారు. గోపి చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, వ్యవసాయ,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను నిర్వహించారు అని తెల్పారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాలలో అయన పాత్ర కీలకం అని తెల్పారు.ఆనాడు కార్మికులను పోరాడి సాధించుకుంటే నేడు బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను,చట్టాలను కాలరాసి, కార్పోరేట్ శక్తులకు ధారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేఖంగా తిరందాసు గోపి వర్ధంతి సందర్భంగా స్పూర్తితో వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమములో బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం, మాయ కృష్ణ, వీర్లపల్లి ముత్యాలు,లావుడియా రాజు,కొలుపుల వివేకనందు, బందెల ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా భువనగిరి సదానందం గౌడ్




బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భువనగిరి సదానందం గౌడ్ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా బుధవారం నియమితులైన్నారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,యువ మోర్చా అధ్యక్షులు పట్నం కపిల్ సదానందం గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర చడానికి యువత పని చేయాలని అన్నారు.బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భువనగిరి సదానందం గౌడ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తన నియమానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు,మండల అధ్యక్షుడు ఇంజమూర్ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవాలయ పునఃనిర్మాణంనకు సహకారం అందించిన డొప్ప వెంకటేష్ ముదిరాజ్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని ఖిల్లానగర్‌లోని శ్రీ సీతారామాంజనేయులు స్వామి నూతన దేవాలయ పునఃనిర్మాణం కోసం తన వంతుగా డొప్ప వెంకటేష్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి యువ సేన నాయకులకు,దేవాలయ పునఃనిర్మాణ కమీటి అధ్యక్షులు తాండూరు చద్రయ్య రసీద్‌ను ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా దేవాలయ అద్యక్షులు తాండేరు చంద్రయ్య మాటలాడుతు దేవాలయ నిర్మాణంలో దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు.

# ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు సుమైరా ఖాన్‌కు స్కాలర్‌షిప్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు షారూఖ్ ఖాన్ లా ట్రోబ్ విశ్వవిద్యాలయం పీహెచ్డీ స్కాలర్‌షిప్ ను సుమైరా ఖాన్కు న్యూఢిల్లీలో సోమవారం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ అందజేశారు. ఈమె న్యూఢిల్లీకి చెందిన విద్యార్థి. ఈ స్కాలర్‌షిప్ కింద నాలుగు సంవత్సరాల కాలానికి 225,000 (ఏయూడీ) దక్కనుంది. ఈ సందర్భంగా షారుక్ ఖాన్ మాట్లాడుతూ భారతీయ సమస్యలు మాత్రమే కాకుండా ప్రపంచ సమస్యల పరిష్కారం కోసం భారతీయ మహిళల అభివృఎద్ధికి తోడ్పాటు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. బలహీనమైన కమ్యూనిటీల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచాలనే సుమైరా అభిరుచి స్ఫూర్తిదాయకం అన్నారు. శాస్త్రీయ అధ్యయనం ద్వారా జీవితాలను మెరుగుపరచాలనుకునే ఇతర భారతీయ మహిళలకు ఆమె ప్రయాణం అద్భుతమైన పాఠమన్నారు. ఈ సందర్భంగా లా ట్రోబ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ మాట్లాడుతూ షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్శిటీ పీహెచ్డీ స్కాలర్షిప్ను ఒక విద్యార్థికి కొనసాగించడం గర్వంగా ఉందన్నారు. అత్యంత బలహీనంగా ఉన్న కొంతమందికి మద్దతు ఇవ్వడమే మా లక్ష్యమన్నారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ప్రపంచంలో అత్యంత సవాలుగా ఉన్న కొన్ని సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి షారుఖ్ ఖాన్తో లా ట్రోబ్ కలిగి ఉన్న బలమైన సంబంధానికి, భాగస్వామ్యానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సుమైరా ఖాన్ మాట్లాడుతూ షారుక్ ఖాన్ స్కాలర్షిప్ అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది నా జీవితాన్ని మార్చి వేయనుందన్నారు. లా ట్రోబ్ గ్లోబల్ కమ్యూనిటీ ఆఫ్ పరిశోధకులతో పరస్పర చర్య చేయడానికి సంతోషిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ డైరెక్టర్ మితు భౌమిక్ మాట్లాడుతూ భారతీయ మహిళలకు విద్యావకాశాలను మరింతగా పెంచేందుకు లా ట్రోబ్ అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్శిటీ పీహెచ్డీ స్కాలర్షిప్ని మొదటిసారి గోపిక కొత్తంతరాయిల్ భాసి అందుకున్నారు. తన పీహెచ్డీ మొదటి సంవత్సరాన్ని తేనెటీగ వైరస్ల కోసం ఫీల్డ్-డిప్లాయబుల్ డయాగ్నస్టిక్ టెస్ట్లో, తేనెటీగ ఆరోగ్యానికి సహాయపడే చికిత్సలను అభివృఎద్ధి చేసే లక్ష్యంతో పూర్తి చేసింది.

# గీతమ్‌లో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), హైదరాబాద్ బుధవారం 'ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.'పరిశుభ్రమైన నోరే..ఆరోగ్యకరమైన దేహం'అనే ఇతివృఎత్తంతో జరిగిన ఈకార్యక్రమం లో రూట్ కెనాల్, ఫేషియల్ ట్రామా కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాము నోముల ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నోటి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు . నోటి ఆరోగ్యం, దైహిక ఆరోగ్య సమస్యల మధ్య సంబంధాన్ని డాక్టర్ రాము ప్రస్తావిస్తూ, నోటి నుంచి బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంద న్నారు, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల వ్యాధి, నోటి దుర్వాసన వంటి సాధారణ దంత సమస్యలన నివారించడంలో క్రమబద్ధంగా బ్రష్ చేసుకోవడం, ఫ్లాసింగ్ వంటి మంచి నోటి పరిశుభ్రత పద్ధతులను ఆయన వివరించారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ కె. మౌనిక మాట్లాడుతూ, సరైన జీర్ణక్రియ, ఆత్మగౌరవం, ఇరుగు పొరుగుతో సులువుగా కలవడం వంటి వాటి కోసం నోటిని ఆరోగ్యకరంగా ఉంచుకోవడం ఎంతో అవసరమ న్నారు. రోజుకు రెండుసార్లు మెత్తటి బ్రష్తో పళ్లు తోడుడం, నాలుకను ప్రతిరోజూ శుభ్రం చేయడం, చక్కెరను పరిమితంగా తీసుకోవడం, దంత వైద్యుడిని క్రమం తప్పకుండా సందర్శించడం, మరెన్నో నోటి పరిశుభ్రత పద్ధతులను ఆమె వివరించారు.గీతం స్టూడెంట్ లెఫ్ట్, గీతం ఫార్మసీ స్టూడెంట్ అసోసియేషన్ (జీపీఎస్ఏ) సహకారం తో నిర్వహించిన నోటి ఆరోగ్య అవగాహన శిబిరంలో అతిథులు ఇద్దరూ పాల్గొని, తగు సూచనలు చేశారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ




ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని ఈ కార్యక్రమాలను సమన్వయం చేశారు.నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, సాధారణ ఆరోగ్యానికి దానికి ఉన్న సంబంధం గురించిన అవగాహన, పెంపొందించడానికి ప్రతియేటా మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకు ంటారు. నోటి పరిశుభ్రత పద్ధతులను ప్రోత్సహించడంపై దృఎష్టి పెడతారు.

# మల్కాజ్‌గిరి బిఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కష్టపడి పనిచేసి గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృఎష్ణారావు కోరారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృఎద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృఎద్ధికి సహకరించారని దీనికి కృఎతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## నిజాం కళాశాలలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాం కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు . బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ అధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ నినాదం తో అహగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువతలో ఐక్యతను ఆటల పోటీలు యువకులు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులో క్రీడారంగంలో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా, కులం, మతం పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భగత్ సింగ్ కోరుకున్న అసమానతలు, వివక్షలు లేని సమాజాన్ని నిర్మించాలని ఇప్పుడు ఇచ్చారు. విద్యార్థులు మతోన్మాదంపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జావేద్, ఎస్ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లేనిన్ ,అశోక్ రెడ్డి , ఎం కళాశాల అధ్యక్ష కార్యదర్శులు విగ్నేష్,అభిమన్యు కార్యకర్తలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూపేష్ గుప్తా నగర్ అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ-బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. మార్చి 9 నుండి 23 వరకు 15 రోజులు తో పాటు పోషణ పక్షం కార్యక్రమాలు కొనసాగుతాయని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ తెలిపారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వార్డ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా, ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలలో రక్తహీనత లేకుండా ఉండటానికి పోషకాహార విశిష్టతను తల్లులకు వివరించారు. పాలు పండ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు పిల్లల పెరుగుతలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి ,ఎస్ రేణుక, వరలక్ష్మి ,జే రేణుక ,భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు ధనమ్మ, రవళి ,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 20, 2024: తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు మోహన్ గౌడ్, తుక్కుగూడ కౌన్సిలర్ యాదగిరి రెడ్డి తో పాటుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే వుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య వుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# అవినీతి లేని పరిపాలనను అందించిన వ్యక్తి నరేంద్ర మోడీ

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని

## అభయ హస్తం కాదు బస్మాసుర హస్తం

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గత పది సంవత్సరాలు అవినీతి లేని పరిపాలన అందించిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నియోజక వర్గస్థాయి బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడినారు. అవినీతి పరులు అందరూ కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో నరేంద్ర మోడీని ఓడించలేక జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలు కను మరుగవుతున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి జరిగే యుద్ధం అని అన్నారు. అందువలన ధర్మ పాలనకు నిదర్శనమైన కేంద్రంలో మోడీని భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించాలని కోరినారు.బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం లోని పథకాలను ఏనాటికి సపరికృతం చేయలేరని భస్మాసుర హస్తంగానే మిగిలిపోతాయని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాటికి బీసీలకు ప్రాముఖ్యత ఇవ్వలేదని, బీసీలను అష్టదిగ్బంధం చేసిందని అందువలనే బీసీలపై నిర్వహించిన రాక్షస పాలన ను అంతమొందించేటందుకే నేను బయటికి వెల్లినా అని అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వానికి బిసి అనే మాటను ఉచ్చరించడానికి అర్హత లేదని అన్నారు. అక్కడ మోడీ 400 పార్లమెంటు సీట్లతో ఇక్కడ నేను ప్రతి పోలింగ్ కేంద్రంలో 400 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా ను వ్యక్తం చేసినారు. పాల్గొన్న వారు రాష్ట్ర బిజెపి నాయకులు సంకినేని రవీందర్రావు, బిజెపి రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవానికి

# ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 25న స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి సతీమణి కిరణ్ జ్యోతి దంపతులకు బుధవారము దేవాలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తో ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ మోటే రజిత రాజు,ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్, వేషాల మురళి, కూరపాటి బాబు, పొనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, గోషిక శివకుమార్, చెరుకు శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

## రథోత్సవంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం దేవాలయ చైర్మన్ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవాన్ని గ్రామ పురవీధుల గుండా డప్పు, వాయిద్యాలతో ఊరేగించారు. మహిళా భక్తులు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలుకుతూ దర్శించుకున్నారు. రథోత్సవ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేని దేవాలయ చైర్మన్ కొమిరే భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకరమ్మ కిష్టయ్య, నాయకులు కాసుల అంజయ్య గౌడ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగరావు, పాటి సుధాకర్ రెడ్డి, దిండు బాలరాజు గౌడు, ఐతరాజు బిక్షపతి, వట్టిపల్లి బాలరాజు, దయాకర్, సత్యనారాయణ, లక్ష్మణ్ మోహన్ బసవయ్య మరియు దేవాలయ ధర్మకర్తల మండలి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2024-25 సంవత్సరంనకు సంబందించిన

# తై - బజార్ వేలం పాట



భువనగిరి మేజర్‌న్యూస్ : 2023-24నకు సంబందించిన భువనగిరి మున్సిపాలిటికి సంబందించిన తై-బజార్ వేలం గడువు ముగియనున్న సందర్భంగా 2024-25సంవత్సరంనకు సంబందించిన తై-బజార్ వేలంను తిరిగి వేయుటకు ఈనెల 29వ తేదిన పురపాలక సంఘం కార్యలయంలో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని కమీషనర్ తెల్పారు.ఈ సందర్బంగా తై-బజార్‌లో వసూలు చేయాల్సిన ఫీజుల వివరాలు1.గంప ఒక్కంటికి రోజుకు రూ॥10,2.తోపుడు బండ్లకు ప్రతి రోజు రూ॥15,3.రెండు ఎడ్ల బండ్లకు ప్రతి రోజు రూ॥15,4.సోడా బండికి ప్రతి రోజు రూ॥15,5.ఐస్‌క్రీమ్ బండికి ప్రతి రోజు రూ॥15,6.ఆటో రిక్షాలకు ప్రతి రోజు రూ॥20,7.టాటా ఏసీకి ప్రతి రోజు లోడింగ్ అన్‌లోడింగ్‌కు రూ॥60 ఇలా ప్రతి రోజు క పర్యాయం వసూలు చేయాలని తెల్పారు.వేలం పాట ప్రారంబం ధర రుసుము రూ॥9,58,100,బహిరంగ వేలంలో పాల్గోనేవారు రూ॥2వేలు ధరఖాస్తు రుసుము చేల్లించాలని,ఇది తిరిగి చెల్లించబడదు అని తెల్పారు.బహిరంగ వేలంలో పాల్గోను వారు ధరావత్తు సోమ్ము క్రింద రూ॥2,50,000 కమీషనర్ భువనగిరి మున్సిపాలిటి పేరు మీద తీయాలని,దానిని ఈనెల 28తేది సాయంకాలం 5గంటలలోపు మున్సిపాల్ కార్యలయంలో సమర్పించాలని కోరారు.ఇది కేవలం 12నెలల వరకు మాత్రమేనని తెల్పారు.బహిరంగ వేలంలో పాల్గోను వారు ఏలాంటి మున్సిపాల్‌కు బకాయులు ఉండరాదు.ఇతర వివరాలకు పురపాలక సంఘం కార్యాలయంలోని రెవిన్యూ ఆఫీసర్‌ను సంప్రదించాలని తెల్పారు.

# సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## ఎమ్మెల్యే సామేల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరూ సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో శ్రీ లక్ష్మీ మోటార్స్ హీరో షోరూం 15 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా మెగా ఆఫర్లు ప్రవేశపెడుతూ ప్రవేశపెట్టిన ఎక్స్ట్రీమ్ 1255 ఆర్ బైక్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వ్యాపారంలో సామాజిక ఆలోచనలు కూడా గొప్పవైనవి అన్నారు. సామాజిక దృక్పథంతో పాటు తమ షోరూం ద్వారా ఎందరికో జీవనోపాధి కల్పిస్తున్నందున నిర్వహకులు మంగేష్‌కు అభినందనలు తెలిపారు. వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అవిలిమల్లు, గుండగోని రామచంద్ర గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య నాయకులు కారుపోతుల వెంకన్న, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మందుల సురేష్, దుర్గయ్య, నాగేష్, లక్ష్మీ నర్సయ్య, రాములు, కౌన్సిలర్లు కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పట్టణ బిజెపి అధ్యక్షునిగా పందుల సత్యం గౌడ్




చండూర్, మేజర్‌న్యూస్ ః పట్టణ బిజెపి నూతన అధ్యక్షునిగా, చండూరు పట్టణ కేంద్రానికి చెందిన పందుల సత్యం గౌడ్‌ను జిల్లా అధ్యక్షుడు నాగం వ ర్షిత్ రెడ్డి ఎన్నిక చేసినట్లు, నియామక పత్రాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన సహకారం అందిస్తారని, గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డికి, భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి, జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, కాసాల జనార్ధన్ రెడ్డి, కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, దర్శనం వేణు, బోడ ఆంజనేయులు తడకమల శ్రీధర్, చండూరు సీనియర్ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అడవిదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఆర్డీవో

అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో గల పోలింగ్ స్టేషన్‌లను ఆర్డీవో సందర్శించినారు. ఇందులో భాగంగా ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీవో, ఎంఆర్ఐ, హెచ్ఎం, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

